కర్నూలు | నంద్యాల వార్త

7 నవంబర్ , 2024 గురువారం పేజీలు 4

వైఎస్సార్సీపీని వీడి.. టీడీపీలోకి చేరిక

- ఎమ్మెల్యే పార్థసారథి సమక్షంలో చేరిన నాయకులు

ఆదోనిటౌన్, నవంబర్06, ప్రభాతవార్త,

ఆదోని మున్సిపాలిటీలో వైఎస్సార్సీపీ పార్టీకి పలువురు నాయకులు షాక్ ఇచ్చారు. 11వ వార్డు కౌన్సిలర్ వాసీం, హవన్నపేట ముస్లీం మైనార్టీ నాయకుడు ఖలీల్అహ్మద్ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి సమక్షంలో బుధవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీలో చేరిన కౌన్సిలర్ వాసీం మాట్లాడుతూ తనపై నమ్మకంతో నా వార్డు ప్రజలు తనను గెలిపించారన్నారు. కానీ వైఎస్సార్సీపీలో నాకు సరైన ప్రాధాన్యత లేకపోవడం, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సహకారం లేకపోవడంతో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నా, ఆదోని అభివృద్ధికి కట్టుబడి నిరంతరం కష్టపడుతున్న ఎమ్మెల్యే పార్థసారథితో మాత్రమే సాధ్యమన్నారు. అదే నమ్మకంతోనే తాను బీజేపీలోకి చేరినట్లు తెలిపాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, సింహం నాగేంద్ర, బీజేపీ కౌన్సిలర్లు వెల్లాల లలితమ్మ, చిన్నా, ఎ.వి. సురేష్, నాయకులు ఉపేంద్ర, నాగరాజుగౌడ్, మల్లిక, మధు తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీలక్ష్మిబాయి స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలి

నందికొట్కూరు,నవంబర్ 6,ప్రభాతవార్త: ధీరవనిత ఝాన్సీ లక్ష్మిబాయి స్ఫూర్తితో నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం పట్టణంలోనిఇ వి.ఎస్.ఎన్. కళ్యాణ మండపంలో ఎ.బి.వి.పి.ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మిబాయి జయంతి వేడుకలకు ఎం.పి.ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎం.పి. మాట్లాడుతు నేటి మహిళలకు ఝాన్సీ లక్ష్మిబాయి ఎంతో ఆదర్శనీయమన్నారు. చన్నతనం నుండచే చివరి వవరకు తన రాజ్యం రక్షణ కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన ధీరవనిత అన్నారు. గతంలో నేను ఇదే కార్యక్రమానికి ఒక సాధారణ కార్యకర్తగా రావడం జరిగిందని ఎందరిఇనో ఆదర్శంగా తీసుకొని కష్టపడి పార్లమెంట్ సభ్యురాలిగా మీ ముందుకు వచ్చానన్నారు. మనల్ని ఏ స్థాయిలోనైన ఉంచ గలిగేది విద్య మాత్రమేనని, స్వయం శక్తితో మనం రాణించి నప్పుడే సమాజం కూడా మనల్ని అక్కున చేర్చుకొని విజయాల వైపు నడిపిస్తుందన్నారు. నియోజకవర్గంలో మీకు ఎటువంటి సమస్య వచ్చిన మీకు అండగా నిలుస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ గేటు ఎర్రిస్వామి, శ్లోక స్కూల్ డైరెక్టర్ కవిఇత, ఏబివిపి మాజీ నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, యుగంధర్, హారి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలకు..పునర్జీవం..!

- తరగతుల విలీనం రద్దు.. కలసి చదువుతేనే ముద్దు..
- పాత పద్ధతిలోనే ఉపాధ్యాయుల సర్దుబాటు..
- గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 117 రద్దుకు నిర్ణయం..
- ప్రభుత్వ విద్యను గాడిలో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు..

"ప్రాథమిక విద్య పట్ల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 117ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.. దీంతోప్రాథమిక పాఠశాలలకు పునర్జీవం వచ్చినట్లయింది..విద్యార్థులందరూ కలసి చదువుతేనే ముద్దుగా ఉంటుందని తరగతుల విలీనం వద్దంటూ విద్యార్థులుగగ్గోలు పెట్టినా గత ప్రభుత్వానికి వీరి ఆర్థనాదాలు చెవికెక్కలేదు..ఈ జీవో 117 అనేది విద్యా వ్యవస్థకు గొడ్డలి పెట్టుగా ఉందని పలుఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించాయి.. అయినా గత వైకాపా ప్రభుత్వం వీరి సూచనలను పక్కన పెట్టి వారే సొంత నిర్ణయం తీసుకున్నారు..

కాగా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యాశాఖలో గొడ్డలిపెట్టుగా ఉన్న జీవో 117ను రద్దుచేస్తామని టీడీపీ నేత చంద్రబాబునాయుడు ఉపాధ్యాయ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు..ఈ హామీ మేరకు గత ప్రభుత్వం అమలు చేసిన జీవో 117ను రద్దు చేస్తున్నట్లు తీర్మాణం చేసింది.. ఈ మేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాత పద్ధతిని అమలు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రకటించింది"..

కోసిగి, నవంబరు 6, ప్రభాతవార్త : ప్రాథమిక స్థాయిలో ఆంగ్ల విద్యను బలోపేతం చేయాలని గత వైసీపీ ప్రభుత్వం తరగతుల విలీన విధానాన్ని తీసుకొచ్చేందుకు జీవో 117నుజారీ చేసింది..ఈ జీవో 117 ప్రకారం 3,4,5 తరగతులను జిల్లా పరిషత్ పాఠశాలల్లో విలీనం చేసే విధంగా ఈ జీవోను రూపొందించారు..దీని ప్రకారం మొదటి సంవత్సరం ఒక కిలోమీటర్ లోపు దూరం ఉన్న పాఠశాలలను విలీనం చేసారు.. రెండో సంవత్సరం రెండు కిలోమీటర్లలోపు ఉన్న పాఠశాలలను,, మూడో సంవత్సరం 3 కిలోమీటర్లలోపు ఉన్న పాఠశాలలను విలీనం చేసే విధంగా ఈ జీవో 117ను రూపొందించారు..అక్కడ నుంచే ప్రాథమిక విద్య విచ్ఛిన్నం ప్రారంభించారు..కాగా మూడు, నాలుగు తరగతులలో 7 లేక 8 సంవత్సరాల వయస్సున్న పిల్లలే..వీరు హైస్కూల్‌కు రావాలంటే తమ గ్రామం నుండి సుమారు మూడు కిలోమీటర్లు దూరం నడవాల్సి వస్తోంది..అంతేకాక ఆడపిల్లలు ఇకపుస్తకాల సంచిని మోస్తూ బరువుతో ఊడ్చుకుంటూ వెళ్లేవారు.. మరి వర్షాకాలంలోనైతే వర్షంలో తడుస్తూ అష్టకష్టాలు పడి వెళ్లాల్సి వచ్చేది.. ఈ ప్రక్రియను నిరసిస్తూ పిల్లల తల్లిదండ్రులు పలు ప్రాంతాల్లో ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేపట్టినా ప్రయోజనం లేకపోయింది.. ఇలా కష్టపడుతూ వేరే ప్రాంతాలకు వెళ్లలేక తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపేందుకు ఇష్టపడేవారు కాదు.. దీంతో ప్రతి పాఠశాలలో డ్రాపౌట్‌లుపెరిగాయి.. అంతేకాక ప్రభుత్వ పాఠశాలలకు పంపకుండా ప్రైవేట్ పాఠశాలలకు పంపేందుకు సిద్ధమయ్యారు..చిన్న వయసు కలిగిన పిల్లలకుజ్ఞాపక శక్తి తక్కువగా ఉంటుందని నిపుణులు తెలుతున్నారు.. మూడో తరగతి విద్యార్థి హైస్కూల్‌కి సబ్జెక్టు ఉపాధ్యాయులు బోధన చేస్తేఆ వయసులో ఎలా అర్థం చేసుకుంటారనేది ప్రశ్నగానే మిగిలింది.. అంతేకాక పూర్వ విద్యలో ఆంగ్లం బోధించకపోవడంతో హైస్కూల్ స్థాయిలోఒకేసారి ఆంగ్లంను బోధించడం ద్వారా చిట్టి బుర్రలకు ఎక్కేది కాదు..ఎలా అర్థం చేసుకోవాలో కూడా తెలియని వయసులో హైస్కూల్‌కుపంపి తాహతకు మించి బోధించడంతో కకలవికలమైయ్యేవారు..ఈ క్రమంలో పలు సమస్యలు ఉత్పన్నమయ్యాయి.. అంతేకాక హైస్కూల్‌లోతరగతి గదులు తక్కువగా ఉండడంతో గ్రామాల నుండి వచ్చిన మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులు చెట్ల కింద, పాఠశాల ఆవరణంలోకూర్చోవాల్సి వచ్చేది.. లెక్క ప్రకారం ఒక తరగతి గదిలో కేవలం 30 మంది విద్యార్థులు మాత్రమే ఉండాల్సి ఉంది.. కానీ ఈ విలీనం ద్వారాఒక తరగతి గదిలో వంద నుండి 150 వరకు విద్యార్థులు ఇరుక్కుని కూర్చునేవారు..ఇలా అసంబద్ధ నిర్ణయాలతో గత వైసీపీ ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరించింది..కాగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం...

• వివరాలు 2లో

యురేనియం లభ్యత, పరిశోధన కోసం.. బోర్ల త్రవ్వకాలు జరగడం లేదు

– ప్రజలు భయాందోళనలు చెందవద్దు
– జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా

కర్నూలు విద్య, నవంబర్ 6, ప్రభతవార్తః యురేనియం లభ్యత పరిశోధన కోసం ఎలాంటి బోర్ల త్రవ్వకాలు జరగడం లేదని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా బుధవారం ఒక ప్రకటనలో కప్పట్రాళ్ళ రిజర్వు ఫారెస్టు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందవద్దని కలెక్టరు కోరారు. ఎలాంటి వదంతులను అసత్య ప్రచారాలను నమ్మవద్దని కలెక్టరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత కొన్ని రోజులుగా కప్పట్రాళ్ళ రిజర్వు ఫారెస్టు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు యురేనియం లభ్యత కోసం బోర్ల త్రవ్వకాలకు వ్యతిరేకంగా చేపడుతున్న నిరసనలు, ఆందోళనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కలెక్టరు తెలిపారు.

అహోబిలం అడవుల్లో కారును ఢీకొన్న పెద్దపులి

ఆళ్లగడ్డ, నవంబర్ 6, ప్రభతవార్తః ఆళ్లగడ్డ తాలూక రుద్రవరం ఆటవీ రేంజ్ పరిధిలో అహోబిలం నల్లమల అడవుల్లో అహోబిలం వెళ్లె రోడ్డులో పెద్దపులి కోతులను వెంటాడుతూ వచ్చి కారును ఢీకొంది. కారులో ఆళ్లగడ్డ నుండి అహోబిలం దైవదర్శనానికి వెళ్తున్న ఐదుగురు ప్రయాణికులు అకస్మాత్తుగా పులి కారును ఢీకొనడంతో భయాందోళనకు గురయ్యారు. కారుకు డ్యామేజ్ కాగ పెద్దపులి తీవ్ర గాయాలతో అడవిలోకి వెళ్లిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఊపిరిపీల్చుకునా న్నమని ప్రయాణికులు తెలిపారు. ఈఘటన జరిగిన సమాచారం తెలుసుకున్న రుద్రవరం రేంజ్ సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు, డిప్యూటి రేంజ్ అధికారి ముర్తుజా వలి, సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు ఘటన స్థలానికిచేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.

ప్రభుత్వం మారినా మారని జగన్ చిత్రం

కొత్తపల్లి, నవంబర్ 6, ప్రభతవార్తః ప్రభుత్వం మారినా జగన్ చిత్రాలు మార్చకుండా బియ్యం పంపిణి చేస్తున్నారు. బుధవారం సాయంత్రం ముసలిమడుగు గ్రామంలో బియ్యం పంపిణి చేశారు. బియ్యం బండిపై జగన్ చిత్రాలు ఉండడంతో పలు విమర్శలు వెలువడుతున్నాయి. అధికారులు స్పందించి బియ్యం బండిపై జగన్ చిత్రాలు తొలగించాలని కోరుతున్నారు.

"చిక్కి"ల్లో పురుగులు..!

- మధ్యాహ్న భోజన పథకంలో అవినీతి
- ట్రాన్స్‌పోర్టు చార్జీలు మిగిల్చుకునేందుకు ఒకేసారి బల్క్ స్టాక్
- స్టోరేజీ విషయంలోనూ నిర్లక్ష్యం
- విద్యార్థుల ఆరోగ్యంతో ఆటలు

కర్నూలు, నవంబర్ 06, ప్రభాతవార్త : జిల్లా తుగ్గలి మండలం, పెండేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించిన చిక్కీలలో పురుగులు వచ్చాయి. పురుగులు వచ్చిన విషయం చిన్నారులు వారి పెద్దలకు చూపించడంతో విషయం బయటకు వచ్చింది. అనంతపురంనకు చెందిన కాంట్రాక్టర్ వాటిని సరఫరా చేస్తుంటారని తెలుస్తోంది. రెండు నెలల క్రితం తయారు చేసినవి కావడంతో పురుగులు చేరాయి. పురుగులు చేరాక విద్యార్థులకు అందించారు. వాటిని చూసుకోకుండా తింటే చిన్నారుల ఆరోగ్యం పాడవుతుంది. అసలు పురుగులు చేరే వరకు ఆ స్టాక్ ఎందుకు నిల్వ ఉంది అనేది ప్రధాన విషయం. ఓల్డ్ స్టాక్‌ను కాంట్రాక్టర్ సప్లైయ్ చేశారరా. సప్లైయ్ సమయంలో అధ్యాపకులు మ్యానుఫాక్చర్ డేట్ చెక్ చేశారా..? అసలు ఎన్ని రోజుల క్రితం, ఎన్ని రోజులకు సరిపడా సరుకు దించారు అనే విషయం ఇక్కడ కీలకం. షెడ్యూల్ ప్రకారం సరఫరా చేయాలంటే రవాణా చార్జీలు ఎక్కువ అవుతాయనే ఉద్దేశ్యంతో రెండు షెడ్యూళ్లకు సరపడా స్టాక్ ఒకే సారి దించుతారానే విమర్శలు ఉన్నాయి. గతంలో ఇదే సమస్య వస్తే అప్పటి జిల్లా అధికారులు ఆ విషయంలో కాంట్రాక్టర్‌కు నోటీసులు కూడా ఇచ్చారు. అంతే కాక అలా షెడ్యూల్ మేరకు మాత్రమే స్టాక్ తీసుకోవాలని అంతకు మించి తీసుకుంటే చెడిపోతుందని అధ్యాపకులకు సూచించారు. అయినా కాంట్రాక్టర్ల కక్కుర్తికి కొందరు అధ్యాపకులు సహకరిస్తున్నారు. షెడ్యూల్ మీరి ఇండెంట్‌కు మించి స్టాక్ తీసుకుంటున్నారు. అది చెడిపోతుంది. ఈ మద్యకాలంలో ఇలాంటి విషయాలపై ఉన్నాతాధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు కూడా లేవు.

• వివరాలు 2లో

చిన్నారులకు అందించే మధ్యాహ్న భోజన పథకం ఎప్పటికప్పుడు విమర్శలమయమవుతుంది. చిన్నారులకు అందించే భోజనంలో ఒకసారి అన్నం బాగుండదు.. మరోసారి కూరలు నాసిరకం.. ఇంకోసారి చెడిపోయిన కోడిగుడ్లు.. ఇప్పుడు చిక్కిలలో పురుగులు.. ఇదంతా పర్యవేక్షించే అధ్యాపకులు, అధికారులు సమస్య వచ్చేవరకు ఎందుకు గమనించరో అర్థం కాదు. చివరకు సమస్య వచ్చాక కూడా తమకు సంబంధం లేదంటే తమకు సంబందం లేదంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తారు. తాజా పురుగుల చిక్కిలకు కారణం రవాణా చార్జీలు తగ్గించుకునేందుకు ఒకే సారి పెద్ద మొత్తంలో స్టాక్ నిల్వ చేయడమేనా... అందుకు టీచర్లు సహకరించడమేనా...

ఉచిత ఇసుక.. ఊరు దాటుతోంది..!

- కర్నూలు నుంచి కోడుమూరుకు వస్తున్న ఇసుక ట్రాక్టర్లు
- ఇసుక రీచులకు వెళ్లకుండా ఇక్కడి నుంచే .. తోడేస్తున్నారు ..!
- వేసవిలో కోడుమూరు, కర్నూలు, డోన్, పత్తికొండలకు తీవ్ర స్థాయిలో నీటి ఎద్దడి
- గొంతెత్తక పోతే .. గొంతులెండి పోతాయి..!

కోడుమూరు,నవంబర్ 6, ప్రభాతవార్త ః ప్రతి పేద వాడు నిర్మించుకునే ఇళ్లకు ఇసుక భారం కాకూడదనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అమలు పర్చిన ఉచిత విధానం గాడితప్పుతో ంది. జీవ నధులల్లో ఏర్పాటు చేసిన ఇసుక రీచుల దగ్గర నుంచి పేదలు తీసుకొచ్చిన వాహనాల ద్వారా ఉచితంగా ఇసుకను తీసుకోవచ్చని ప్రభుత్వం సూచించిన విషయం తెలిసిందే. అంతే గాక గ్రామాలకు దగ్గరలో ఉండే వంకలు, వాగులలో్ల కూడా ఇసుకను ఎద్దుల బండ్లతో తీసుకెళ్లవచ్చని కూడా ప్రభుత్వం విధి విధానాలను తెరపైకి తెచ్చింది. అయితే కోడుమూరు హంద్రీ నది తీర ప్రాంతం జీవనది కాదు. ఈ హంద్రీ నదిలో అంతంత మాత్రంగా నిల్వ ఉన్న ఇసుక పరిమాణాలను ఇటు రైతులు,నదీ తీర ప్రాంతాల ప్రజలు తాగు నీటి వనరులను అందించేందుకు ఉపయోగపడుతోంది. కానీ ఇలాంటి ముందస్తు జాగ్రత్తలు పాటించని ఇసుక మాఫియా రాత్రి పగలు తేడాల్లేకుండా ఇసుక మాఫియాదారులకు తమకు ప్రభుత్వం అనుమతిచ్చిందని ఇసుకను హంద్రీ నదిలో విచ్చల విడిగా తోడేస్తున్నారు. పేదల ఇళ్లకు ఉపయోగించాల్సిన ఇసుకను మాఫియాదారులు పెట్టుబడి దారుల ఇళ్ల దగ్గర భారీ స్థాయిలో దంపులు చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విధానాలను గత పది రోజుల పాటు మాఫియాదారులు నదీ తీర ప్రాంతాల దగ్గర ఇసుకను ఎవరి వారు పోటీ పడి ఇసుకను అక్రమంగా ఇసుకను వాడెసుకుంటున్నారు. ఈ అవకాశాలు మళ్లీ రావనే ఆతృతతో ఇసుకను తరలింపులో పోటీ పడుతున్నారు. ఇలా హంద్రీ నది నుంచి తరలిస్తున్న ఇసుక రవాణాపై ఆయా గ్రామ పంచాయితీ అధికారులు,రెవెన్యూ శాఖల నుంచి కూడా ఎలాంటి షరతుల్లేక పోవడంతో ఈ ఇసుక మాఫియాకు అడ్డుఅదుపులు లేకుండా పోతోంది. పరిస్థితి ఇలాగే కొనగాగిస్తే వచ్చే వేసవిలో కర్నూలు, కోడుమూరు, డోన్, పత్తికొండ ప్రాంతాల వాసులకు తీవ్ర స్థాయిలో మంచి నీటి సమస్యలు తలెత్తనున్నాయి. ఇలాంటి వాటి గురించి గ్రామ స్థాయిలోని నాయకత్వం వహిస్తున్న వారంతా ఇసుక రవాణాపై అడ్డుచెప్పక పోవడం లేదు. దీంతో ఈ తరలింపుపై ఎవ్వరీ ప్రమేయాలు లేక పోవడంతో కర్నూలు నుంచి కోడుమూరు హంద్రీ నదికి ప్రతి రోజు వందల సంఖ్యలో ట్రాక్టర్లు ఇక్కడి వచ్చి ఇసుకను తీసుకెళ్తున్నారు. ఇప్పటికైనా ప్రజలకు తాగు నీటిని అందించే కోడుమూరు హంద్రీ నది నుంచి ఇసుకను తరలింపును ఆపాలని నదీ తీర ప్రాంతాల ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

గొంతెత్తక పోతే.. గొంతులెండి పోతాయి ః ప్రజలకు జీవదారమైన కోడుమూరు హంద్రీ నది తీర ప్రాంతాల నుంచి ఇసుకను అడ్డు అదుపుల్లేకుండా తరలిస్తున్నారు. ఉచిత ఇసుక పేరుతో తాగు నీటి వనరులను హరించి వేస్తున్న ఇసుక మాఫియాపై నదీ తీర ప్రాంతాల వాసులు గొంతెత్తక పోతే రాబోయే వేసవి కాలంలో గొంతులెండి పోయే పరిస్థితితులు ఉన్నాయి. అందుకే ఈ ఉపద్రవం రాక ముందే ప్రజలంతా ఇక్కడ ఉన్న ఇసుకను కాపాడుకునే బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.

తవ్వకాల అనుమతులు రద్దు చేసేంతవరకు.. ప్రజలకు అండగా నిలుస్తాం

:- యురేనియం అనుమతులు,తవ్వకాలపై సిఎం దృష్టికి తీసుకెళ్తాం
:- తవ్వకాలు ఆపగలిగే శక్తి కేంద్రం చేతిలో ఉంది



దేవనకొండ,నవంబరు 6,ప్రభాతవార్త : మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ పరిసర ప్రాంతాలలో యురేనియం తవ్వకాల అనుమతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసేంతవరకు ప్రజలకు అండగా నిలుస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు కె రామకృష్ణ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ శాసనసభ్యులు యం.ఎ గఫూర్‌లు అన్నారు. బుధవారం సిపిఐ,సిపిఎం పార్టీల రాష్ట్ర బృందం కప్పట్రాళ్ల అటవీ ప్రాంతంలో గతంలో బోర్లు వేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం సిపిఎం,సిపిఐ నాయకులు వీరశేఖర్,మద్దిలేటిశెట్టిల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. యురేనియం 68బోర్లు వేయుటకు తవ్వకాల అనుమతులు రావడంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. యురేనియం తవ్వకాల పట్ల ప్రజలకు నష్టం వాటిల్లుతుందని కావున కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి అనుమతులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. తవ్వకాలు జరుపకూడదని వామపక్ష పార్టీలు ఏకగ్రీవ తీర్మాణం చేసి ప్రజలకు జరిగే నష్టాన్ని సిఎం చంద్రబాబునాయుడుకి వివరిస్తామన్నారు. తవ్వకాలు జరుగకుండ ఆపేశక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు ఉందని వారు స్పందించి కేంద్రంతో మాట్లాడాలని కోరారు. సిఎం చంద్రబాబు గతంలో యురేనియంపై వైఎస్సార్ ప్రభుత్వాన్ని నిలదీశారని ఇప్పుడు అనుమతులను ఇవ్వకూడదని పేర్కొన్నారు. కప్పట్రాళ్ల ఫారెస్ట్ చుట్టుపక్కల గ్రామాలకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని అవసరమైతే జిల్లా బంద్ కూడా చేస్తామని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, యువకులు, మహిళలు రోడ్ల మీదకు వచ్చి యురేనియం తవ్వకాలు జరగనివ్వమని ఆందోళనలు, ధర్నాలు,రాస్తారోకోలు చేయడం ప్రజల హక్కు అని ఎవరు కూడా వారికి భంగం కలిగించే హక్కు లేదన్నారు. రాజకీయాలకు అతీతంగా కలసికట్టుగా పోరాడితే ఎవరైనా తవ్వకాలను ఆపవచ్చునన్నారు. యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రత్యక్షంగా వామపక్షాలు ఉంటాయని కేంద్ర,రాష్ట్రస్థాయిలో ఈ సమస్యను తీసుకెళ్లి తవ్వకాలు జరుగకుండ చూస్తామని ప్రజలు భయాందోళన చెందకుండ ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య,సిపిఎం,సిపిఐ జిల్లా కార్యదర్శులు డి గౌస్ దేశాయ్,బి గిడ్డయ్య,సిపిఐ రాష్ట్ర నాయకులు కె రామాంజనేయులు,ఆవుల శేఖర్,టిడిపి నాయకుడు మల్లికార్జున,సిపిఐ,సిపిఎం పార్టీల జిల్లా నాయకులు మునెప్ప,నబీరసూల్, రాజాసాహెబ్, రామకృష్ణారెడ్డి, కృష్ణయ్య, రాధాకృష్ణ,నారాయణ, ఆనంద్‌బాబు,గురుదాస్, నరసరావు, మండల నాయకులు సూరి, బజారి,శ్రీరాములు, మహబూబ్‌భాషా, సుభాన్ ,శ్రీనివాసులు,వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

- టీడీపీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది
- పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

గడివేముల, నవంబర్06, ప్రభాతవార్త; మండలంలోని దుర్వేసి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలిద్దరికీ సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను అందజేసినట్లు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి బుధవారం తెలిపారు. టీడీపీ కార్యకర్తల కరుణాకర్‌కు రూ.56 వేలు, గడ్డం నరసింహులకు రూ.26 వేలు చొప్పున చెక్‌లను అందజేశామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. పార్టీ ఎల్లప్పుడూ టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ టీసీ సెల్ అధ్యక్షులు అంగజాల కృష్ణయాదవ్, అంగజాల శ్రీనివాస్‌యాదవ్, ఐటీడీపీ అధ్యక్షులు రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలకు పునర్జీవం..

(మొదటి పేజీ తరువాయి) : గత వైసీపీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలను సవరిస్తూతరగతుల విలీనంను రద్దు చేసింది.. దీంతో జీవో 117ను పక్కన పెట్టి విద్య వ్యవస్థను గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంది..అంతేకాకపాఠశాలలో ఉపాధ్యాయులకు వారానికి అవసరమైన పిరియడ్లు, తరగతి గదికి ఉపాధ్యాయుల నియమాకాలు గురించి విద్యావేత్తలతో కలసిమంచి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది..

ఉపాధ్యాయుల సర్దుబాటు: జీవో 117 అమల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 29,992 మంది ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నారని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది.. అందులో స్కూల్ అసిస్టెంట్లు 8,773 మంది, ఎస్జీటీలు 20,469 మంది ఎయిడెడ్‌లో 750 మంది ఉన్నట్లు తెలుపుతున్నారు..అంతేకాక ఈ జీవోతో12 వేల ప్రాథమిక పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారు.. ఇప్పుడు కూడా అదే జీవో ఆధారంగా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల సుమారు4వేల పాఠశాలల్లో సింగిల్ టీచర్‌గా మిగులుతారని అంచనా ఉంది.. ఇంత పెద్ద ఎత్తున ఉపాధ్యాయుల మిగులు కనిపిస్తుంటే కూటమిప్రభుత్వం తీసుకొచ్చిన మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం జరిగితే ఎలా సర్దుబాటు చేస్తారని ముందుగా ఉపాధ్యాయ సంఘాలుప్రశ్ నించాయి.. దానికి అనుగుణంగానే కూటమి ప్రభుత్వం స్పందించి జీవో నెంబరు 117ను రద్దు చేసినట్లు సమాచారం..

జిల్లాలో: కర్నూలు జిల్లాలో మెగా డీఎస్సీ ద్వారా 2,678 టీచర్ పోస్టులు భర్తి కానున్నాయి.. ఇందులో 1,801 సెకండరీ గ్రేడ్ టీచర్లు, మిగతావన్నితెలుగు, హిందీ, ఇంగ్లీసు తదితర స్కూల్ అసిసెంట్ల పోస్టులు ఉన్నట్లు తెలుపుతున్నారు..ఈ పోస్టులను త్వరలో జరుగనున్న డీఎస్సీ ద్వారాభర్తి చేసి ఎక్కడ కూడా ఎలాంటి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

"చిక్కి"ల్లో పురుగులు..!

(మొదటి పేజీ తరువాయి) : చిక్కిల తయారీ, సరఫరా, స్టోరేజ్ విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. ఏ ఒక్క విషయంలో నిర్లక్ష్యం వహించిన పాడవడమే గాక పురుగు పడుతుంది. సాధారణంగా చిక్కీలు ఎక్కువ కాలం నిల్వ ఉండవు. ఒక నెలలోపు అయితే ఫ్రెష్ గా ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోషకాలతో ఉంటాయి. అంతకుమించిన సమయమైతే పాడవడము, పోషకాల స్థాయి తగ్గడం జరుగుతుంది. ప్రస్తుత వివాదంలో చిక్కీలు సెప్టెంబర్ నెల 3వ తేదీన తయారు చేసినట్లు చూపిస్తున్నారు. వివాదం రేగే సమయానికి రెండు నెలల కాలం గడిచిపోయింది. ఇక్కడ ఓల్డ్ స్టాక్ అయినా సరఫరా చేసి ఉండాలి లేదా ఇండెంట్ కన్నా ఎక్కువ స్టాక్ ఇచ్చి ఉండాలి. అందుకే చిక్కీలు చెడిపోయని విద్యార్థి సంఘాలు చెబుతున్నాయి. ఏది ఏమైనా నిర్లక్ష్యం ఎక్కడ జరిగింది అనే విషయం తేల్చాల్సింది మాత్రం ఉన్నతాధికారులు. ఇందులో కూడా కొందరి నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. స్టాక్ వచ్చింది, విద్యార్థులకు పంచుతున్నాం అనే భావనతో కాకుండా, వచ్చిన స్టాక్ మ్యానుఫ్యాక్చరింగ్ డేట్ సరిపోల్చుకుని, దాన్ని నిల్వ చేయాల్సిన ప్రాంతాన్ని పక్కాగా ప్లాన్ చేయాలి, విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా తుగ్గలి మండలం పెండేకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇలాంటి వ్యవహారం జరగడంతో ఇతర ప్రాంతాల విద్యార్థులలో సైతం చిక్కిలపట్ల వ్యతిరేఖత వచ్చే అవకాశం ఉంది.

వివరణ ... చిక్కిలలో పురుగులు రావడం, ఒకేసారి పెద్ద మొత్తంలో రవాణా చేయడం లాంటి విషయాలపై డిఇఓ పాల్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా... ఇలాంటి విషయాలను తీవ్రంగా పరిగణిస్తామన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తాజా విషయంపై విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా చిక్కీలు ట్రాన్స్‌పోర్ట్ చేసే విషయంలో అధ్యాపకులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ప్రధానంగా షెడ్యూల్ ప్రకారమే ఇండెంట్ మేరకే స్టాక్ తీసుకోవాలన్నారు. కాంట్రాక్టర్ రవాణా ఛార్జీలు మిగిలించుకునేందుకు ఒకేసారి బల్క్ లో సరఫరా చేస్తే అధ్యాపకులు తీసుకోకూడదని చెప్పారు. కాంట్రాక్టర్లు ఒత్తిడి చేస్తే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అదే క్రమంలో మధ్యాహ్న భోజన పథకం విషయంలో అధ్యాపకులు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

–ఏపి అంగన్‌వాడీవర్కర్స్ యూనియన్

వెల్దుర్తి,నవంబర్6,ప్రభాతవార్త : సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏపి అంగన్‌వాడీవర్కర్స్,హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.ప్రేమ అన్నారు.గుంటూరు కమీషనర్ కార్యాలయంలో వారు యూనియన్ నాయకులతో కలిసి స్త్రీ శిశుసంక్షేమశాఖ కమీషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమ డిమాండ్ల పరిష్కారానికై ఏపి అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీటీచర్లు,హెల్పర్లు,మినీ టీచర్లు సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే.నాడు ప్రతిపక్షనాయకులు ప్రస్తుత పాలకపక్ష నాయకులు తమ డిమాండ్లు పరిష్కరిస్తామని నాడు మేము సమ్మె చేస్తున్న ప్రదేశాల వద్దకు వచ్చి సంఘీభావం తెలిపి హామీ ఇచ్చారన్నారు.గ్రాడ్యూటీ ఇంప్లిమెంటేషన్,మినీటీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించడం,విధులలో చనిపోయిన వారికి రూ.20వేల రుపాయలు దహన సంస్కారాలకు చెల్లించడం,వారికి రూ.5లక్షలు చెల్లిస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు.పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్‌ల ప్రమోషన్లు వెంటనే పరిష్కరించాలన్నారు.

బ్రహ్మగుండం దేవస్థానం అభివృద్ధికి నిధులు కేటాయించాలి-సిపిఐ

వెల్దుర్తి,నవంబర్6,ప్రభాతవార్త : బ్రహ్మగుండం దేవస్థానం అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిపిఐ మండల కార్యదరి టి.క్రిష్ణ అన్నారు.స్థానిక శైవక్షేత్రమైన బ్రహ్మగుండాన్ని బుధవారం ఆయన సిపిఐ నాయకులతో కలిసి సందరించారు.కార్తీకమాసం సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు విఫలం అయ్యారన్నారు.ఆలయానికి వచ్చే భక్తులు స్నానమాచరించేందుకు వసతులు లేవన్నారు.ఆలయ అభివృద్ధిపై అవగాహన లేని సంబంధిత అధికారిని ఉన్నతాధికారులు తొలగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు డి.రాజు,చిన్నమాదులు,చిలిపిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

రబీ 2024 సీజన్‌లో రైతులే ప్రీమియంను చెల్లించాలి

– ఏవో ఆనంద్ లోకదల్

హోళగుంద, నవంబర్6, ప్రభాతవార్త: రబీ 2024 సీజన్ నుండి పంటలకు బీమా పథకం కింద అర్హత పొందిన రైతులే ప్రీమియం చెల్లించాలని మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరా పప్పుశనగకు రూ.420లు, జొన్న రూ.297, వేరుశనగ రూ.480లు, ఉల్లి జిల్లాస్థాయి రూ.1350లు, అలాగే టమోట మండలస్థాయి రూ.1500లు, వరి మండలస్థాయి రూ.630లు ప్రీమియంను ఎకరాకు చెల్లించాలని ఆయన తెలిపారు. శనగ, వరి, జొన్న, వేరుశనగ, ఉల్లి ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం కింద టమోట వాతావరణ బీమా కింద వర్తిస్తుందన్నారు. రుణాలు తీసుకున్న రైతులకు బ్యాంకులే ప్రీమియం చెల్లిస్తాయన్నారు. అలాగే ఇతర కామన్ సర్వీస్ కేంద్రాలు సీఎస్‌సీ, ఆర్‌ఎస్‌కేల్లో సంప్రదించి ప్రీమియం చెల్లించాలని ఆయన సూచించారు. అన్ని గ్రామ రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందితో మండల వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విరూపాక్షి, ఎంపీవో నరసింహ, అన్ని గ్రామాల ఆర్‌ఎస్‌కే సిబ్బంది, వీఏఎస్‌లు, ఎంపిఈవోఎస్‌లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎన్నిక

బనగానపల్లె, నవంబర్6, ప్రభాతవార్త: అవుకు మండలం గుండ్లశింగవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి బాలికలైన ఎం.లక్ష్మిప్రియ 17సంవత్సరాలలోపు విభాగంలో ఎస్.పుష్ప 14 సంవత్సరాలలోపు విభాగంలో బేస్‌బాల్ రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యారు. అలాగే 17 సంవత్సరాలలోపు విభాగంలో సి.రాజేష్ 9వ తరగతి బాలుడు సాఫ్ట్‌బాల్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఐజయ్య మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు శేఖర్ తెలిపారు. ఉపాధ్యాయ బృందమంతా విద్యార్థులను అభినందించారు. గ్రామపెద్దలు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అధికారపార్టీ నాయకుల దౌర్జన్యం ఫీల్డ్ అసిస్టెంట్ ఆవేదన

నందవరం, నవంబర్ 6, ప్రభతవార్తః కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు రోజు రోజుకు దిన దినగండంగా మారుతుంది.గ్రామీణ ఉపాధి హామి పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లను బెదిరస్తున్నారని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేష్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మండల కేంద్రమైన నందవరం ఎంపీడిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సౌజన్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా గత 17 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లపై గ్రామ పంచాయితీలలో రాష్ట్రంలో ప్రభుత్వాల ఫీల్డ్ అసిస్టెంట్‌లను మార్చాలని రాజకీయ నాయకులు మాప్రభుత్వం వచ్చింది అందుకు ప్రస్తుతం పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌లు రాజీనామా చేయాలని మాపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మానసిక ఒత్తిడికి గురయి ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో రాజకీయ నాయకులు మహిలా ఫీల్డ్ అసిస్టెంట్‌లపై లైంగిక వేదింపులకు గురిచేస్తున్నారు. మేం అనేక సంవత్సరాల నుండి విధి నిర్వహణ ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా అవినీతి జరగకుండా విధులు నిర్వహిస్తున్నాం. కొంతమంది మండల స్థాయి అధికారులు స్థానిక రాజకీయ నాయకులు చెప్పిన మాటలు విని అధికారులు కూడ ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఒత్తిడి చేస్తున్నారు. ఇది ఎంతవరకు సమంజసమని తెలియజేసుకుంటున్నాం. ఇప్పటికైనా గ్రామ పంచాయితీల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లను మార్చాలనే ఆలోచన మానుకోవాలని విన్నవించుకున్నారు. కావున తమరు మా యొక్క విన్నపాన్ని పరిశీలించి మాపై ఒత్తిడిలను అరికట్టాలని కోరుతున్నాం. ఈకార్యక్రమంలో సన్ని గౌడ్, కృష్ణ, అర్జున్, శివ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపాధిహామీ పథకంలో తప్పిదాలకు తావులేకుండా సిబ్బంది విధులు నిర్వహించాలి

– సిబ్బందిపైవచ్చిన ఫిర్యాలపై సమగ్రంగా విచారణచేపట్టి తప్పినిసరిగా చర్యలు తీసుకుంటాం
– జాతీయ ఉపాధిహా పథకంలో జరిగిన అవకతవకలపై రూ.4,75,308లు రికవరీకి అదేశం
– ప్రిసైడింగ్ అధికారి బాలాజీనాయక్, పర్యవేక్షణ నిర్ధారణ అధికారి భాస్కర్‌నాయుడు

పగిడ్యాల, నవంబరు 6,ప్రభాతవార్త : మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధిహాపథకం అమలులో తప్పిదాలకు తావులేకుండా సిబ్బంది నిబంధనల ప్రకారం విదులు నిర్వహించాలనీ ప్రిసైడింగ్ అధికారి బాలాజీనాయక్, పర్యవేక్షణ నిర్ధారణ అధికారి భాస్కరనాయుడు అన్నారు. మండల కేంద్రమైన పగిడ్యాల మండల అభివృద్ధి కార్యాలయం అవరణంలో బుధవారం 18వ విడత సామాజిక తనిఖీబహిరంగ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. పగిడ్యాల మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీన ఉపాధిహామీపథకం నందు 1-4-2023 నుండి 31-3-2024వరకు ఆయా గ్రామపంచాయతీలలో జరిగిన పనులపై 25-10-2024 నుండి 30-10-2024వరకు జరిగిన వాటిపై 18వవిడత సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదికలో ఎస్ఆర్‌పి ఆధ్వర్యంలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారి బాలాజీనాయక్, పర్యవేక్షణ నిరారణ అధికారి భాస్కరనాయుడు మాట్లాడుతూ ఫీల్డు అసిస్టెంట్ అధ్వర్యంలో తప్పిదాలు చోటు చేసుకున్నాయనీ, తొలగించాలనీ, రాజకీయ దురుద్దేశ్యంతో తొలగించాలనీ అసత్యఆరోపణలు చేస్తున్నారనీతమకు ఫిర్యాలు వచ్చిన వాటిని సమగ్రంగా విచారించి తప్పిదాలు జరిగివుంటే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకం అమలులో కొత్త ముచ్చుమర్రి గ్రామపంచాయతీలో రూ.1610లు, లక్ష్మాపురం గ్రామపంచాయతీలో రూ. 241875లు, ఎం.గణపురంలో 17625లు, పాతముచుర్చుమర్రి గ్రామపంచాయతీలో రూ. 2342లు, నెహ్రూనగర్ గ్రామపంచాయతీలో రూ. 105180లు, పగిడ్యాల గ్రామపంచాయతీలో రూ. 35130లు, సంకిరేణిపల్లె గ్రామ పంచాయతీలో రూ. 71546లు మొత్తం రూ. 4,75,308లు రికవరీకి అదేశాలు జారీచేశామన్నారు. పగిడ్యాల ఫీల్డు అసిస్టెంట్‌కు రూ.1500లు, కొత్తముచ్చుమర్రి ఫీల్డు అసిస్టెంట్‌కు రూ. 500లు జరిమాన విధించినట్లు వారు తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపథకం అమలులో ఏలాంటి తప్పిదాలకు తావులేకుండా నిబంధనల ప్రకారం సిబ్బంది తమ విధులు నిర్వహించాలనీ ప్రిసైడింగ్ అధికారి బాలాజీ నాయక్, పర్యేవేక్షణ నిర్ధారణ అధికారి భాస్కరనాయుడు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, ఏడిపి అన్వరాబేగం, కోర్సుడైరెక్టర్ ఏసుదాసు, విజిలెన్స్ అధికారి షీభారాణి, సర్పంచ్ పెరుమాల శేషన్న, ఎస్ఆర్‌పి కాంతయ్య, జూనియర్ క్వాల్టీకంట్రోలర్ గంగాధర్, ఎపిఓ మద్దిలేటి, ఈసీ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

పాములపాడు, నవంబర్ 6, ప్రభాతవార్తః రైతులు రాయితీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి మద్దిలేటి అన్నారు. బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం నందు రైతులతో మినుము విత్తనాలను ఆయన పంపిణి చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణాధికారి మద్దిలేటి మాట్లాడుతూ ప్రతి రైతుకు నాలుగు కిలోల విత్తనాల ప్యాకెట్‌ను అందిస్తున్నట్లు వివరించారు. చీడపీడలను తట్టుకుని అధిక దిగుబడి అందించే విత్తనాలను రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఉచితంగా విత్తనాలను అందిస్తుందని పేర్కొన్నారు. మినుము సాగుచేసే రైతులు విబిఎన్ రకం విత్తనాలను సాగుచేసుకొని మంచి దిగుబడులు పొందాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటి వరకు 1537 ప్యాకెట్లను రైతులకు పంపిణి చేసినట్లు చెప్పారు ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది గాయత్రి, చాంద్‌బాష రైతులు పాల్గొన్నారు.

ఎల్‌పీజి గ్యాస్‌సిలిండర్ల దొంగను పట్టుకున్న పోలీసులు

– 36 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

బండిఆత్మకూరు, నవంబర్ 6, ప్రభాతవార్తః గత రెండు నెలల నుండి మండలంలో ఎల్‌పిజీ గ్యాస్ సిలిండర్ల దొంగతనాలకు పాల్పడుతున్న దొంగను ఎట్టికేలకు పోలీసులు బుధవారం పట్టుకున్నారు. బండిఆత్మకూరు ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు బిల్లలాపురం గ్రామానికి జగటి తేజ రామయ్య రెండు నెలల నుంచి ఎల్‌పిజి సిలిండర్ల దొంగతనాలకు పాల్పడుతన్నారని వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచి గురువారం వారధి బ్రిడ్జి వద్ద పట్టుకున్నామని తెలిపారు. దొంగ నుండి 36 సిలిండర్ల స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇతను సంతజూటూరు గ్రామానికి చెందిన రామకృష్ణ చికెన్‌సెంటర్ 5 ఎల్‌పిజి సిలిండర్లు, భారత్ గ్యాస్ గోడౌన్‌లో 31 ఎల్‌పిజి గ్యాస్‌సిలిండర్లు దొంగలించారన్నారు. అతని వద్ద నుండి 36 సిలిండర్లు రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. ముద్దాయి జగటి తేజ రామయ్యపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్06,ప్రభాతవార్త

లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుదువారంనాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి.ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిజ్ఞానంతో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు.ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి,దుర్భిక్షనివారణ,భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి.ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం,పుష్పోదకం,బిల్వోదకం,హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

ఆర్‌టిసి బస్సు ప్రయాణం విద్యార్థులకు సురక్షితం

సిద్దాపురం బస్సు డ్రైవర్‌కు ఘన సన్మానం

ఆత్మకూరు,నవంబర్06,ప్రభాతవార్త: ఆర్‌టిసి బస్సు ప్రయాణమే విద్యార్థులకు సురక్షితమని వెంకటాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ అన్నారు. బుదవారం వెంకటాపురం ఉన్నత పాఠశాలలో సిద్దాపురం బస్సు డ్రైవర్ షేక్.ప్రకృద్దీన్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దాపురం గ్రామానికి బస్సు సౌకర్యం లేక వృద్దులు, వికలాంగులు, గర్భణీస్త్రీలు, విద్యార్థులు ఇబ్బందులు పడేవారని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులు బస్సు సౌకర్యం లేక బడిమానివేయడం జరిగిందన్నారు. గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జవహర్‌నాయక్ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకొని వెల్లడంతో ఆయన స్పందించి ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి సిద్దాపురం గ్రామానికి బస్సు వేయడం జరిగిందన్నారు. సిద్దాపురం బడి పిల్లలు బస్సు సౌకర్యం కల్పించడం హర్శించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు కృషి పట్టుదలతో చదవి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాలిబ్ అహ్మద్, వలిబాష, రాజానాయక్, శోభన్, బాబు నాయక్, పుష్పలత, స్నేహలత, సంజమ్మ, పద్మావతి, మంజువాణి, సునితా, సత్యవాణి, మల్లేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బ్‌మేళాకు విశేష స్పందన

బనగానపల్లె, నవంబర్6, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేకేసీ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఈ మెగా జాబ్‌మేళాను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లలిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ ఉద్యోగం చిన్నదా పెద్దదా అని సందేహించకుండా ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నైపుణ్యం పెంచుకుంటే వేతనాలు పెరుగుతాయన్నారు. ఈ జాబ్‌మేళాతో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ మేళాకు జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి 122 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకాగా 60 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్, ఐకా వ్యసీ సమన్వయకర్త డాక్టర్ బడేసాహెబ్, డాక్టర్ సూర వ్యనారాయణరెడ్డి, కృష్ణమూర్తి, కౌసల్యదేవి, జేకేసీ సమన్వయకర్త నీతమ్మ, జేకేసీ మెంటర్ ఉమాశంకర్, కంపెనీ ప్రతినిధులు వ వేణుగోపాల్, మస్తాన్‌వలి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

బనగానపల్లె, నవంబర్6, ప్రభాతవార్త: గత ప్రభుత్వంలోని రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడమైందని ఆర్ఐ రాఘవేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాఘవేంద్ర మాట్లాడుతూ బుధవారం మండలంలోని మిట్టపల్లె గ్రామంలో శివాలయం వద్ద నిర్వహించిన గ్రామసభలో గత ప్రభుత్వంలో రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి రైతుల నుంచి వినతులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. రైతులు ఇచ్చిన వినతులు పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఎక్కువగా జాయింట్ ఎల్‌పీఎంలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గీతగాయత్రి, గ్రామ సర్వేయర్ తనుజా, వీఆర్వో మధు, గ్రామ సర్పంచ్ ఎడమకంటి తులసిరెడ్డి, గ్రామ నాయకులు మహనందిరెడ్డి, రామసుబ్బారెడ్డి, గుండం విజయనాగేశ్వరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కుళాయిరెడ్డి, శేఖర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, గుండం హరికృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు(దేవుడు) తదితరులు పాల్గొన్నారు.

పంట భీమా సొమ్మును ప్రభుత్వమే చెల్లించాలి

కొత్తపల్లి, నవంబర్ 6, ప్రభాతవార్తః ప్రస్తుత రబీసీజన్‌లో వేసిన పంటలకు పంట భీమా సొమ్మును ప్రభుత్వమే చెల్లించాని ఏపీ రైతు సంఘం ఆత్మకూరు తాలూక కార్యదర్శి కేతం వెంకటశివుడు యాదవ్ డిమాండ్ చేశారు. ఆయన బుదవారం కొత్తపల్లి మండలం తహశీల్దార్ ఉమా దేవికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో కురిసిన అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు చెల్లించి రైతులను అదుకోవాలన్నారు. అక్రమణకు గురైన చెరువులకు మర్మత్తులను చేసి ఎత్తిపోతల ద్వారా మండలంలోని అన్నిచెరువులకు కృష్ణాజలాలతో నింపాలన్నారు. రబీ సీజన్‌లో వేసే పంటలకు ప్రభుత్వమే పంట భీమా సొమ్ము చెలి ంచి రైతాంగాన్ని అదుకోవాలన్నారు. అలాగే వెనకబడిన రాయలసీమ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టిసారించి నిధులు మంజూరు చేయాలన్నారు.

వికలాంగుల సంక్షేమ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

–నంద్యాల జిల్లా ప్రైవేట్‌స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి

బండిఆత్మకూరు, నవంబర్ 6,ప్రభాతవార్తః దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీడిఓ కార్యాలయం నందు విభిన్న ప్రతిభావంతుల అవాస్ కేంద్రం ప్రతిభావంతుల గుర్తింపు, వారికి అవసరమైన పరికాలు అందించడం కోసం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికిముఖ్య అతిధులుగా బిజ్జం సుబ్బారెడ్డి ఎంపీడిఓ దస్తగిరిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు వారి ప్రతిభను గుర్తించి విద్యా ఉపాధి రంగాలతో పాటు సామాజికంగా గౌరవప్రదమైన జీవనశైలీ ఉండేవిధంగా ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. దివ్యాంగులకు కనీస అవసరాలైన ట్రై సైకిళ్లు, బ్యాటరీ వాహనాలు, చెక్క కర్రలు, వినికిడి యంత్రాలు, ల్యాప్‌టాప్‌లు విభిన్న ప్రతిభావంతుల పునరావస కేంద్రా

వాడీ..వేడిగా..!

- డాక్టర్ల వైద్య సేవలపై దద్దరిల్లిన సమావేశం..
- ఆశ వర్కర్ల పనితీరుపై గళం విప్పిన మండల సభ్యులు..
- గరం గరంగా సర్వసభ్య సమావేశం..
- పనితీరు మార్చుకోకపోతే పనిష్మెంట్..

కోసిగి, నవంబరు 6, ప్రభాతవార్త

కోసిగి మండల సర్వసభ్య సమావేశం బుధవారం వాడీవేడిగా జరిగింది.. సభ్యులు పలు సమస్యలపై గళమెత్తారు.. ముఖ్యంగా వైద్యశాలలోడాక్టర్ల వైద్యసేవలు సరిగా లేదని, ఆశవర్కర్లు పనితీరుపై నిప్పులు చెరిగారు..వైద్యశాలకు సంబందించి సిబ్బంది పనితీరును సభకు తెలిపాలనిసభ్యులు డాక్టర్లను నిలదీసారు..దీంతో సమావేశం దద్దరిల్లింది..పనితీరు మార్చుకోకపోతే జిల్లా అధికారులకు నివేధించి పనిష్మెంట్ ఉంటుందని ఎంపీపీ లవకుశ ఈరన్న, ఇంచార్జీ ఎంపీడీవో వెంకటేశ్లర్లు వైద్యులను హెచ్చరించారు.. బుధ వారం స్థానిక మండల సర్వసభ్య సమావేశ భవనంలో ఎంపీపీ లవకుశ ఈరన్న అధ్యక్షతన, ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలోమండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో అజెండాకు సంబందించిన పలు విషయాలను సూచించగా పలువురు అధికారులు అందుకు సంబందించి వివరణలు ఇచ్చుకుని ఆయా శాఖ నివేధికలను సభకు తెలియజేసారు.. ఈ సందర్భంగా వైద్యశాఖకుసంబందించిన అజెండాలో పొందుపరిచిన విషయాన్ని గురించి ఎంపీడీవో వైద్యులు తెలియజేయాలని సూచించారు..ఇందుకు హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసులు లేచి వైద్య విషయాలను వివరిస్తుండగా సభ్యులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు.. సభకు డాక్టర్లు రావాలని, సిబ్బంది వస్తే ప్రయోజనం లేదని సూపర్వైజర్తో చెప్పడం జరిగింది..ఈ విషయంను డాక్టర్కు తెలియజేయడంతో వెంటనే డాక్టర్ అభిరూప్ సమావేశానికి వచ్చారు..దీంతో ఎంపీటీసీలు ఆశ వర్కర్ల పనితీరుపై గళం విప్పారు.. గర్భిణీలను ఆశవర్కర్లు ప్రైవేట్ ఆసుపత్రులకు తీసుకెళ్తున్నా రనిదీంతో ఎంతో వ్యవప్రయాసాలు పడుతున్నా మని సభ్యులు డాక్టరును నిలదీసారు..ప్రభుత్వ ఆసుపత్రి ఉండగా కాసులకు కకూర్తి పడి ఆదోనిలోనిమధు ఆసుపత్రికి తీసుకెళ్తుండడంతో భారీగా ఖర్చు అవుతోందన్నారు..ఈ విషయంలో ఆశవర్కర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు..ఎవ్వరు ఇలా చేయడం లేదని, అలా చేస్తే పేరు చెప్పాలని డాక్టర్ అనడంతో సభ్యులందరూ గట్టిగట్టిగా మాట్లాడుతూ మహిళా గర్భం దాల్చినప్పటి నుండి బాగోగులు చూసుకోవాల్సిన ఆశవర్కర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వైద్యం చేయించుకోవాలంటే డబ్బులు ఇవ్వందే వారుగర్భి ణులను ఆసుపత్రికి తీసుకెళ్లడం లేదన్నారు.. అంతేకాక ఆసుపత్రికి వస్తే సరిగా పట్టించుకోకుండా సెల్ఫోన్లలో మాట్లాడుతుంటూ రోగులనునిర్లక్ష్యం చేస్తున్నారని ఈలాంటి డాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని అధికారులకు సభ్యులు ఫిర్యాదు చేసారు.. సరైన సమయంలో ఆసుపత్రిలోఉండ కుండా కేవలం తూతూ మంత్రంగా వైద్యశాలకు వస్తూ వెళ్తు వేలలో జీతాలు తీసుకుంటూ వైద్యసేవలు అందించడం లేదని ఆగ్రహంవ్యక్తం చేసారు..వైద్యశాల కాదని మరోశాలగా మార్చారని వాపోయారు..ఇంత జరుగుతున్నా డాక్టర్ అభిరూప్ మండల సభ్యులైన ఎంపీటీసీలు,సర్పంచ్ల సమస్యలకు స్పందించకుండా నిర్లక్ష్యంగా మాట్లాడారు.. దీంతో కోపోద్రేక్తులైన ఎంపీటీసీల తరుపున ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేసారు.పనితీరు మార్చుకోకపోతే పనిష్మెంట్ ఉంటుందని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీపీ లవకుశ ఈరన్నలువైద్యులను హెచ్చరించారు..ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.. అనంతరం వివిధ అంశాలపై అజెండాలో పొందుపరిచినవిషయాలపై చర్చ జరిగింది.. ఈ సమావేశంలో ఇంజనీర్లు మాలిక్, రంగరాజు, తిమ్మరాజు, ఎపిఎం సత్యమ్మ, ఎపీవో చంద్రశేఖర్, వ్యవసాయఅధికారి రాజు, అంగన్వాడీ సూపర్వైజర్ కాత్యాయిని, ఎంపీటీసీలు, సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొనా న్నారు..

శ్రీకరి అసుపత్రిలో షాట్ సర్కిట్ అగ్నికి అహుతి అయిన విలువైన వస్తువులు

నంద్యాల, నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి

నందా ్యల పట్టణంలోని శ్రీనివాస నగరులో ఉన్న శ్రీకరి అసుపత్రిలో విద్యుత్ షాట సర్కిట్ కావడముతో బారీగా మంటలు చేలరేగాయి. బుదవారము ఉదయము నంద్యాలలోని శ్రీనవాస నగరులో ఉన్న శ్రీకరి (విజయబాబు) అసుపత్రిలో విద్యుత్ షాట్ సరి ంకట్ కావడము జరిగింది. దీనితో అసుపత్రిలో బారీగా మంటలు చెలరేగాయి. ఈప్రమాదములో అసుపత్రిక సంబందించిన విలువైన వస్తులు కాలి బూడిద అయ్యాయని బాదితులు అంటున్నారు.అగ్నిమాపసిబ్బది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

వలసలను నివారించి..ఉపాధి పనులు కల్పించాలి..!

:- వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాములు

తుగ్గలి,నవంబరు 6,ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలు,నిరుపేద కుటుంబాలు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండ నివారించి,జాబ్కార్డు కలిగిన ప్రతి కూలీ తమ గ్రామాలను వదిలి వెళ్లకుండ ఉండేలా ఉపాధి పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు పంచాయతీ అధికారులు డిజిటల్ అసిస్టెంట్కు డిమాండ్లతో కూడిన వినతిని అందచేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు శ్రీరాములు మాట్లాడుతూ వలసలకు వెళ్లకుండ ప్రతి గ్రామంలో ఉపాధి అధికారులు అవగాహన కల్పించాలన్నారు. జాబ్కార్డు కలిగిన ప్రతి కూలీకి ఉపాధి హామీ పనులను కల్పించాలని,పనిచేసిన వారంలోగ కూలీలకు వేతనాలు చెల్లించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో బినామీ పేర్లకు మాస్టర్లు వేసి అవినీతికి పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్, సీనియర్ మేటీలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి పనుల్లో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండ అందరికి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో గ్రామ సభ

నందవరం, నవంబర్ 6, ప్రభతవార్తః రీ సర్వే జరిగిన గ్రామాల్లో భాగంగా మండల పరిధిలోని గంగవరం గ్రామంలో స్థానిక తహశీల్దార్ అదేశాల మేరకు డిప్యూటి తహశీల్దా ర్ మహేష్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. రీ సర్వే నిర్వహించిన భూ సమస్యలు సుమారు 67 ఆర్జీలు సభలో అధికారులకు ప్రజలు అందజేశారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామ సభలో అందజేసిన ఆర్జీలకుప్రతి ఒక్కరికి న్యాయం చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ జెర్మియా, మండల సర్వే అక్బర్ బాషా, గ్రామ సర్వేలు నరసింహులు, మల్లిఖార్జున గౌడ్, గ్రామ రెవిన్యూ అధికారి రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

సభ్యత్వాన్ని తీసుకుని ఉత్తమ సమాజాన్ని స్థాపిద్దాం..

:- టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్నాయుడు

తుగ్గలి,నవంబరు 6,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకుని ఉత్తమ సమాజ స్థాపనలో భాగస్వాములు కావాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాంపురం పంచాయతీలో ఆ గ్రామాల టిడిపి నాయకుల ఆద్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపాల్నాయుడు మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల పార్టీగా తెదేపా పార్టీ చరిత్రకెక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛంధంగా టిడిపి పార్టీ సభ్యత్వం నమోదు చేసుకుంటున్నారని అన్నారు. రూ.100లు చెల్లించి సభ్యత్వం చేసుకున్న వారికి రూ.5లక్షలు ప్రమాద భీమా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొట్టాల వెంకట్ రాముడు,మాజీ సర్పంచ్ చంద్రన్న,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య,మద్దిలేటి,భీమలింగప్ప చౌదరి,తలారి నాయుడు,ఈశ్వరయ్య,రాతన మైరాముడుతో పాటు పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యురేనియం తవ్వకాల అనుమతులు రద్దు చేయాలి

దేవనకొండ,నవంబరు 6,ప్రభాతవార్త

మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్లో యురేనియం తవ్వకాలను రద్దు చేయాలని ఏపివిబిఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్తార్తి అర్జున్ డిమాండ్ చేశారు. బుధవారం కప్పట్రాళ్ల గ్రామంలో కొన్నిచోట్ల యురేనియం తవ్వకాల కోసం గతంలో వేసిన బోర్ల డ్రిల్లింగ్ను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో ముఖాముఖీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యురేనియం తవ్వకాలు జరిగితే కప్పట్రాళ్ల చుట్టుపక్కల గ్రామాల 20గ్రామాల ప్రజలు,రైతులు,మూగజీవులకు,పంటలకు మరియు పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యురేనియం తవ్వకాలకు అనుమతులు రద్దు చేయాలన్నారు. లేనిపక్షంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం తరుపున పెద్దఎత్తున ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరబండ చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి జిఎస్ పాండురంగడు,ఆస్పరి మండల కార్యదర్శులు ఎర్రిస్వామి,ఓబులేష్,వీరేష్,వాల్మీకి యువ నాయకులు మేఘనాథ్,శివు పాల్గొన్నారు.

పగిడ్యాలలో రాజకీయాలకు ఫీల్డుఅసిస్టెంట్ను బలిచేయవద్దు - సిపిఎం

పగిడ్యాల, నవంబరు 6,ప్రభాతవార్త : పగిడ్యాల గ్రామ పంచాయతీలో జరిగే ఉపాధిహామీ పథకం పనులు చేస్తున్న ఫీల్డు అసిస్టెంట్ను రాజకీయాలకు బలిచేయవద్దనీ కోరుతూ ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికకు హాజరైన జిల్లా విజిలెన్స్ అధికారి బాలాజీ నాయక్ కు బుధవారం సిపిఎం మండల కన్వీనర్ పక్కీర్సాహెబ్, కమిటీ సభ్యురాలు గంధం ఉశేనమ్మ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపార్టీ అధికారంలోకి వస్తే ఆపార్టీ నాయకులు ఫీల్డు అసిస్టెంట్లపై ఆరోపణలు చేస్తూ తొలగించిడం ఆనవాయితీగా కొనసాగుతుందనీ, అలాకాకుండా ఫీల్డు అసిస్టెంట్ను కొనసాగించాలనీ డిమాండ్ చేశారు.ఫీల్డు అసిస్టెంట్పై కక్షసాధింపులు చర్యలు చేపడుతూ విధుల నుండి తొలగించేందుకు తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. సామాజిక తనిఖీ ఉపాధిహామీ పనులలో పంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్, కార్మికులు, ప్రభుత్వ కార్యాలయంలో స్వీపర్లు, బుక్కీపర్లువాలంటీర్లు, ఉపాధిపనులు చేశారమనీ అధికారులకు ఫిర్యాదు చేశారనీ, వీటిపైన సమగ్రంగా ఉన్నతాధికారులు విచారించి ఉపాధిడబ్బులు దుర్వినియోగం చేసివుంటే రికవరీ చేయాలితప్పా విధుల నుండి ఫీల్డు అసిస్టెంట్లను తొలగించడం సరికాదనీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.బాబు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

అయ్యవారి పల్లెలో పొలం పిలుస్తుంది

వెలుగోడు, నవంబర్ 6, ప్రభతవార్తః వెలుగోడు మండల బోయరేవుల పంచాయితీ అయ్యవారి పల్లె గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకు అర్గానిక్ వ్యవసాయ పద్ధతులను మరియు పంటల యాజ మాన్యం గురించి పంటలకు కలుగు చీడపీడలు వాటి నివారణ గురించి వివరించారు. సూక్ష్మపోషకాల విలువలు, సమగ్ర పోషక యాజమాన్యం,పంట భీమా గురించి రైతులకు ఏవో పవన్ వివరించారు. అలాగే వెటర్నరీ డా.కిశోర్కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశువుల గణాంకాల సర్వే నందు వివరాలు తెలపాలని, గోకులం కొరకు అర్జీలు ఇవ్వాలని రైతులను కోరారు. తరువాత వరి క్షేత్ర ప్రదర్శన చేసి రైతులకు తగుసూచనలు చేశారు. ఏవో పవన్ కుమార్, వెటర్నరీ డా.కిశోర్తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అర్భత్ స్థానిక రైతులు వెంకటేశ్వర్లు, సుంకిరెడ్డి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

నిలువ నీడ లేని బస్ షెల్టర్లు

కొత్తపల్లి, నవంబర్ 6, ప్రభతవార్తః మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణికులకు నిలువ నీడ లేక ప్రయాణికులు అల్లాడిపోతున్నారు. మండలంలోని 12 గ్రామపంచాయితీలు, 18 మజరా గ్రామాల్లో బస్ షెల్టర్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడం కొన్ని గ్రామాల్లో బస్ షెల్టర్ లేకపోవడంతో నిలు నీడ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో బస్సెల్టర్ పక్కనే మురుగుకాల్వ నిరంతరం ప్రవహిస్తుండడం, బస్ సెల్టర్ అపరిశుభ్రంగా ఉండడంతో ప్రయాణికులు అక్కడ ఉండలేక రహదారిపై ఉన్నదుకాణాల నీడకు నిలబడుతున్నారు. ముసలిమడుగు గ్రామంలో బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు పాతమడుగుల బస్ సెల్టర్ చెత్తచెదారంతోచే దుర్వాసన వస్తుండడంతో ప్రయాణికులు బస్ సెల్టర్లో ఉండలేకపోతున్నారు. ఎర్రమఠం గ్రామంలో బస్ షెల్టర్ శిథిలావస్థకు చేరి వెనుకభాగం పూర్తిగా పడిపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బస్షెల్టర్ను వినియోగంలోకి తీసుకురావాలని అయా గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రజాపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఆదోని,నవంబరు 6,ప్రభాతవార్త

అధిక ధరలు,ట్రూ అప్ చార్జీలు రద్దు,సూపర్సిక్స్ పథకాలు అమలు కోసం నవంబరు 8 నుండి 14వ తేదీ వరకు జరిగే ప్రజాపోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె వెంకటేశులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి వర్గసభ్యులు వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం,రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డిఏ ప్రభుత్వం నిత్యవసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతుందన్నారు. అలాగే దేశంలో మతోన్మాదాన్ని పెంచిపోషిస్తూ ప్రజల మధ్య చిచ్చుపెట్టడానికి ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉందన్నారు. రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం కూడా కరెంటు చార్జీలు పెంచమని చెప్పి ట్రూ అప్ చార్జీల భారాన్ని రాష్ట్ర ప్రజలపై వేల కోట్లు వేయడం జరిగిందన్నారు. అలాగే రైతులు పండించిన పత్తి,ఉల్లి,మిరపలాంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు అయినప్పటికీ సూపర్సిక్స్ పథకంలో భాగంగా అమలు చేయాల్సిన రైతుభరోసా,తల్లికి వందనం, మహిళలకు రూ.1500లు,50ఏళ్లకే పెన్షన్,మహిళలకు ఫ్రీబస్సు తదితర పథకాలు అమలు చేస్తామని వాగ్దానం చేసి నేటికీ అమలు చేయడం లేదన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రజాపోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ నెల 14న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి లింగన్న,కార్యదర్శి వర్గసభ్యులు డి రామాంజనేయులు,మండల కమిటీ సభ్యులు కె రామాంజనేయులు, భాష,హనుమంతరెడ్డి,తిక్కప్ప తదితరులు పాల్గొన్నారు.

దళితులైనందుకు మధ్యాహ్న భోజన పథకంలో ఎన్హెచ్సీ గ్రూప్ సభ్యుల తొలగింపు

హోళగుంద, నవంబర్6, ప్రభాతవార్త: మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో గత 30 సంవత్సరాల నుండి పొదుపు సంఘం ఎస్హెచ్జీ సభ్యులు మధ్యాహ్న భోజన పథకంలో వంట ఏజెన్సీలో భాగస్వాములై ప్రభుత్వం వీరికి ఆర్థిక సపోర్ట్ కల్పించిందన్నారు. దళితులైనందుకు మధ్యాహ్న భోజన పథకంలో భాగస్వాములైన ఎస్హెచ్జీ గ్రూప్ సభ్ యలను ఎలా తొలగిస్తారని బీఎస్ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం, అమ్రేష్, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందవరం నరసప్పలు తీవ్రంగా ఖండించి హోళగుంద ఎంఈవో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. సుమారు పది గ్రూప్లు 80 మంది సభ్యులు భాగస్వాములై భోజన పథకం ద్వారా జీవనం సాగిస్తున్నరన్నారు. ఒక సంవత్సరానికి రెండు గ్రూప్లుగా వంట వండేవారన్నారు. ఈ సంవత్సరంలో శివగాంధీ, శాంతి అంబేద్కర్ గ్రూపుల వారు వంతు వచ్చిందన్నారు. వీరు ఎస్సీ మాదిగ కులస్తులవారని మాదిగ కులస్తులు వండిన వంట బీసీ, ఓసీ కులాల పిల్లలు తినకూడదనే ఒక చెడు అభిప్రాయంతో ఈ మధ్యకాలంలో కొత్తగా ఎస్ఎంసీ కమిటీ చైర్మన్గా ఎన్నికైన శిగిలి మల్లప్ప, గ్రామ ప్రస్తుత తెలుగుదేశం నాయకులు జీరా బసవరాజు, బెళగల్ వెంకప్ప, గరువ గోవిందు ఈ గ్రూప్ సభ్యుల పై తప్పుడు సమాచారం ఎంఈవో, తహసీల్దార్, ఎంపిడివోలకు అందజేసి ఏమాత్రం తెలియకుండానే నోటీసులు ఇచ్చారన్నారు. ఏకపక్షం విచారణ పేరుతో వారిని తొలిగించి ప్రైవేట్ వ్యక్తులకు వంట ఏజెన్సీ భాగస్వామ్యం కల్పించడం చాలా దారుణమని వారు మండిపడ్డారు. ఎస్సీ మాదిగ కులస్థులైనందుకే ఇలా చేస్తున్నారని సంబంధిత అధికారులతో నిష్పక్షపాతంగా విచారణ చేయకుండానే తెలుగుదేశం పార్టీ నాయకుల చెప్పుచేతుల్లో వారు చెప్పినట్లు ఎండార్స్మెంట్ రాసి ఆ గ్రూప్ సభ్ యలను మిడ్ డే మీల్స్ నుంచి తొలగించడం చాలా అన్యాయమన్నారు. తక్షణమేరీ ఎంక్వైరీ చేసి వారిని యథాస్తానంలో ఉంచకపోతే జిల్లా, రాష్ట్రస్థాయి, కేంద్రస్థాయి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తహసీల్దార్, ఎంపిడివో, ఎంఈవోలను సస్పెండ్ చేయిస్తామని వారు హెచ్చరించారు. వందవాగిలి పొదుపు సంఘం మహిళలు సుజాత, చిన్న రంగమ్మ, ఆయమ్మ, మహంకాళి, లలితమ్మ, ఈరమ్మ, దుర్గమ్మ, అంపమ్మ, నరసమ్మ, మారెమ్మ, అంజనమ్మ, హనుమంతమ్మ, సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం ద్వారా హోండా స్పేయర్లు పంపిణీ

హోళగుంద, నవంబర్6, ప్రభాతవార్త: మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ వీరభద్రగౌడ్, యువనాయకుడు గిరి మల్లేష్ గౌడ్ ఆదేశాల మేరకు హెబ్బటం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో హోండా స్పేయర్లు పంపిణీ చేయడం జరిగిందని గ్రామ నాయకులు పక్కీరప్ప, ఈరన్న, వన్నూరప్ప, లక్ష్మయ్ యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు స్పేయర్ ధర రూ.22,500లు చెల్లించి తీసుకుంటే రూ.8వేలు సబ్సిడీ కింద తిరిగి లబ్దిదారుల ఖాతాలో జమ అవుతాయని హార్టికల్చర్ విలేజ్ ఆఫీసర్ పవన్ తెలిపారు. ఇలాంటి సబ్సిడీ పంప్ల పై రైతులు రూ.8వేల ఆదా చేసుకుంటారని ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదే విధంగా లబ్దిదారులకు స్పేయర్ పంపుల అందజేశారు. ఈ కార్యక్రమంలో లింగన్న, మహేష్, ఎంకోబా, ఎర్రిస్వామి, ఉసేనప్ప, గ్రామస్థులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కరవేదిక గ్రామసభలు

-ముగిసిన గ్రామ సభలు

గోనెగండ్ల,అక్టోబరు,6,ప్రభాతవార్త : భూ సమస్యల పరిష్కారవేదిక నే రెవెన్యూ గ్రామ సభలు అని రీ సర్వేలలో జరిగిన పొరపాట్లను సరిచేసేందుకే ఈ సభలు ఏర్పాటు చేశామని తహశీల్దార్ కుమారస్వామి అన్నారు.బుధవారంతో మండలంలో గ్రామ సభలు ముగిశాయి.మండలంలోని 13 గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు.బుధవారం మండల పరిధిలోని అలువాల గ్రామంలో భూ సర్వే గ్రామ సభ నిర్వహించారు.అలువాల గ్రామంలో జరిగిన సభకు రైతులు,ప్రజలు హాజరయ్యారు.గ్రామ రైతులు తమ భూములలో గతంలో సర్వేలు సక్రమంగా నిర్వహించలేదు అంటు గ్రామాని చెందిన కొందరు రైతులు ఆర్జీలను రెవెన్యూ అధికారులకు ఇచ్చారు.అలాగే గ్రామ ప్రజలు పలు రకాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటీ శిరీషా,జనార్ధన్రావు,ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం..

కోసిగి, నవంబరు 6, ప్రభాతవార్త : కర్నూలు డిటిఎఫ్ అధికారులు జరిపిన దాడుల్లో కర్ణాటక అక్రమ మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి తెలిపారు..మండల పరిధిలోని దుద్ది గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తి 224 ఒరిజినల్ ఛాయిస్ డీలక్సు విస్కీ టెట్రా ప్యాకెట్లను అక్రమంగాతరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు.. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మద్యంను స్వాధీనం చేసుకుని రిమాండ్కు తరలించినట్లుతెలిపారు.. ఈ దాడుల్లో కర్నూలు డిటిఎఫ్ సిఐ రాజేంద్ర ప్రసాద్, కోసిగి ఎక్సైజ్ ఎస్ఐ కార్తీక్ సాగర్, ఇంద్రకిరణ్, కోసిగి సిబ్బంది హెడ్కానిస్టేబుల్ నాగరాజు, కిషోర్, పిసీలు మునిరంగడు, రవి, బషీర్బాషా, లాలప్ప, భరత్లు పాల్గొన్నట్లు తెలిపారు.

క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

: నేటి నుంచి మండలంలో 15 వతేది వరకు మెబైల్ వాహనం పర్యటన

గోనెగండ్ల,నవంబరు 6 ప్రభాతవార్త

బీటీ (క్షయ) వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రవళి,కార్తీక్, రుక్సానా,తివర్ణ కోరారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ప్రభుత్వ ఆసుపత్రి యందు స్థానిక వైద్యులు,టీబీ సూపర్వైజర్ వేణుగోపాలాచారి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో నేటి 15వ తేది వరకు ఉచిత టీబీ మొబైల్ ఎక్స్రే వాహనం పర్యటిస్తుందని తెలిపారు.7వ తేదిన పెద్దనేలటూరు,8వ తేదిన బైలుప్పల,11వ తేదిన హెచ్ కైరవాడి,12వ తేదిన గోనెగండ్ల,14వ తేదిన ఒంటెడుదిన్నె,15వ తేదిన కున్నూరు,గ్రామంలో టీబీ వాహనం పర్యటింస్తుందని దగ్గ,జ్వరం తగ్గకుండా ఉన్నావారు గళ్లపడేవారు,జలుబు చాల రోజుల నుంచి తగ్గకుండా ఉన్నవారు టీబీ వాహన దగ్గరకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.ఈ వ్యాధి బ్యాక్టీరియా ఇన్స్పెక్షన్ కారుణంగా వస్తుందని క్షయవ్యాధి ఉన్న దగ్గినా,తుమ్మినా,ఉమ్మి వేయడం ద్వారా కూడా ఆరోగ్య వంతులకు కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుం దని, ఇది అంటువ్యాధి అని తెలిపారు.ఆయా తేదిలలో ఆయా పరిసర గ్రామాల వారు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. టీబీ సూపర్వైజర్ మహేంద్ర,సీహెచ్వో,ఎంఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మినుము విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

ఆత్మకూరు,నవంబర్06,ప్రభాతవార్త: రబి పంటలో రైతులు పంట భీమా చేయించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు బి.అంజనేయ, పట్టు పరిశ్రమ శాఖ ఏడిఏ నాగేష్లు అన్నారు. బుదవారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబి పంటలో రైతులు చేయించుకోవాల్సిన పంట భీమా నమోదు గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం 33శాతం సబ్సిడిపై ఇస్తున్నటువంటి మినుము విత్తనాలను రైతులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం సాగు చేస్తున్నటువంటి మినుము పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు. అనుబంద శాఖల యొక్క పథకాల గురించి తెలిపారు. పశుసంవర్ధకశాఖ అధికారిణి అరుణ, మండల వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్రెడ్డి, ఉద్యానవన శాఖ ఎంపిఈఓ శ్రీనివాసులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు ఒప్పంద జిఓలు వెంటనే ఇవ్వాలి

ఆత్మకూరు,నవంబర్06, ప్రభాతవార్త: ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలని, 2024 ఫిబ్రవరి 9న ప్రభుత్వం ఎ

ఎక్కడా గొడవలు పడకుండా అందరూ కలిసి ప్రయాణం చేద్దాం..

– ఎంపీ బైరెడ్డి శబరి

మిడుతూరు, నవంబర్06, ప్రభాతవార్త;

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిధులు ఎక్కడా దుర్వినియోగంకాకుండా అందరికీ అందేలా కృషి చేస్తామని, ఎక్కడా గొడవలు పడకుండా అందరూ కలిసికట్టుగా ప్రయాణం చేద్దామని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. మండలంలోని రోళ్లపాడు గ్రామానికి చెందిన ఎంపీ శబరి చేరుకోగా గ్రామ సర్పంచ్‌పేరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు భాజా భజంత్రీలతో అఖండ స్వాగతం పలుకుతూ ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకెళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై ఆసీనులైన ఎంపీ వెల్ కమ్ టూ టీడీపీ అంటూ గ్రామ వైకాపా సర్పంచ్ వెంకటరామిరెడ్డిని టీడీపీ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అదేవిధంగా సర్పంచ్‌తో పాటు నాయకులు, దాదాపు 300 మంది మద్దతుదారులతో టీడీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా మా తాత, మా నాన్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధి కనబడుతుందని, కానీ ఇతరుల హయాంలో ఇలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మీ అందరి అభిమానం మద్దతు

వల్ల ఈ స్థాయికి ఎదిగి ఇక్కడ మాట్లాడగలుగుతున్నానన్నారు. తప్పుదోవ పట్టించే రాజకీయాలు చేయడం మాకు చేతకాదన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అనేది జరగలేదని, పంచాయతీ నిధులు ఎక్కడికెళ్లాయో అందరికీ తెలిసిన విషయమేనన్నారు. అయితే ప్రస్తుతం పంచాయతీకి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నాడని, ఆ నిధులు దుర్వినియోగం చేయడం, లేదా తప్పుదోవ పట్టించడం జరిగితే ఆయన ఒప్పుకోడన్నారు. సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేయడమే నా ముందున్న లక్ష్యమన్నారు. ప్రభుత్వం పనుల కోసం నిధులు మంజూరు చేస్తుందని, భవిష్యత్‌లో ఆ నిధులతో చేసే పనుల్లో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పనులు జరిగే ప్రాంతానికి వెళ్లి తనిఖీలు కూడా చేపడతామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీ హయాంలో గ్రామీణ స్థాయిలో అభివృద్ధి పనులు వేగంగా జరగనున్నాయన్నారు. అంతేగాకుండా సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికై అమర్నిశలు పనిచేస్తున్నానడని, జరుగుతున్న రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితుడినై, మరింత గ్రామాభివృద్ధికి పాటుపడేందుకు టీడీపీ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మురళీధరరెడ్డి, రామకృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ స్వామిరెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభాతవార్త కథనం.. కలకలం

: అర్హతకు మించి వైద్యం చేస్తే కేసులు నమోదు చేస్తాం

ప్యాపిలి నవంబరు6(ప్రభాతవార్త): ఆర్ఎంపిల చేతి మాత్ర..వైకుంఠయాత్ర..ప్యాపిలి రెచ్చిపోతున్న శంకర్‌దాదాలు అన్న ప్రభాతవార్త ప్యాపిలి పట్టణంలో కలకలం సృష్టించింది. ఇప్పటికే ప్రభాతవార్త కథనంపై స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, స్థానిక మెడికల్ అధికారి తనిఖీలు నిర్వహించి ఆర్ఎంపిల దందాను నిర్ధారించి నోటీసులను జారీ చేస్తామని ప్రకటించారు. ప్రభాతవార్త కథనంపై పోలీసు అధికారులు స్పందించారు. ప్యాపిలి పోలీసుస్టేషన్‌లో బుధవారం ఎస్సై మధుసూధన్ పట్టణంలోని ఆర్ఎంపిలకు కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతకు మించి వైద్యం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్ఎంపిలు ప్రథమచికిత్స మాత్రమే చేయాలని, ఇంజక్షన్లు వేయడం, సెలైన్ బాటిళ్ళు పెట్టడం చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. కౌన్సిలింగ్‌కు ఇంకా అనేకమంది హాజరు కావాలని, హాజరు కాని వారు పోలీసుస్టేషన్‌కు రావాలని, చట్టాన్ని గౌరవించక పోతే చర్యలు

తీసుకోవడానికి వెనకాడమని స్పష్టం చేశారు. ఆర్ఎంపిలు చేస్తున్న వైద్యంపై అనేక పిర్యాదులు, మీడియాలో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైన ఆర్ఎంపిలు అర్హతకు మించి వైద్యం అందించడం మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

ఎపి క్యాబినెట్‌లో నీరుచెట్టు పనులకు అభయ హస్తం

: డబ్బులు చెల్లించేందుకు కా్యబినేట అమోద ముద్ర
: ఎరిగిన గంతులు వేసిన బాధితులు

నంద్యాల, నవంబరు 6,ప్రభాతవార్తప్రతినిధి



రాష్ట్ర క్యాబినెట్ బుదవారము సచివాలయంలో బేటీ అయి పలు కీలకమైన నిర్ణియాలను తీసుకుంది. బుదవరాము ఉదయం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంక్రదబాబునాయుడు అద్యక్షతను క్యాబినెట్ బేటీ జరిగింది. ఇందులో పలు కీల్క అంశాలపై మంత్రి వర్గం అమోద ముద్ర వేసింది.ముఖ్యంగా గతంలో 2014-నుండి 2018 వరకు నాటి తెలుగు దేశంప్రభుత్వం చేపట్టిన నీరు చెట్టు పనులకు బిల్లులు చెల్లించ కుండా వేదించింది. దీనితో పనులు చేసిన వారు 5సంవత్సరాల పాటు నరకయాతన పడ్డారు,. చివరకు కోర్టు అదేశించిన లెక్క చేయలేదు. ఇలా 5సంవతరాలు కాలం గడిచిన పిదప అందరు మెచ్చిన తెలుగు దేశం పార్టి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.అయితే అదికారము చేపట్టిన కూటమి ప్రభుత్వ ప్రతి విషయాన్ని అచి తూచి అడుగులు వేస్తుంది,అందులో బాగంగా బుదవరము క్యాబినెట్ బెటీ నిర్వహించారు. ఇందులో నాటి నీరు చెట్టు పనులకు బిల్లులు చెల్లింపుపై అమోద ముద్ర వేశారు దీనితో నాడు పనులు చేసిన నిరీక్షించిన వారు ప్రభుత్వం నిర్ణయంపై హర్షము వ్యక్తం చేశారు. ఈక్యాబినెట బేటీలో ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్ ,ఎపి జిఎస్టి 2024 చట్ట సవరన ఎపి ఎక్సైజ్‌చట్టం సిఆర్‌డిఏ పరదిల పెంపుతో సహా కీలక అంశాలపై చర్చించ జరిగింది,. ఇందులో మంత్రులు బిసి జనార్దనరెడ్డి ఇతర మంత్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అధికారులు

తుగ్గలి,నవంబరు 6,ప్రభాతవార్త

తుగ్గలి మండలంలో ఆయా శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు ఏపిఓ హేమసుందర్,పంచాయతీ సెక్రటరీలు నారాయణస్వామి,రాజునాయక్,కార్తీక్ రంగనాథ్‌లు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్‌ను బుధవారం పత్తికొండ పట్టణంలో స్థానిక టిడిపి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ మాట్లాడు తూ అధికారులంతా సహకరించి మండలంలో అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయ కత్వంలో సువర్ణపాలన అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితా కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం అందజేత

ఆదోనిలీగల్, నవంబర్06, ప్రభాతవార్త;

ఆదోని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్ట్ వర్కర్‌గా పనిచేస్తున్న ఈరన్న అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెం దాడు. విషయం తెలుసుకున్న ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద రెడ్డి తన స్వగృహంలో బుధవారం బాధితా కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చిరుద్యోగి అయిన ఈరన్న మృతి బాధాకరమన్నారు. బాధితా కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. సాయం అందించడంతో ఈరన్న కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీశైలంలో వాహనాల పార్కింగ్ స్థలం పరిశీలన

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్06,ప్రభాతవార్త

ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఈ నెల 9వ తేదిన శ్రీశైలం రానున్న నేపథ్యంలో పర్యటనకు వచ్చే అధికారుల వాహనాల పార్కింగ్‌కు శ్రీశైలంలో స్థలంను బుదువారంనాడు ఆర్.డి.ఓ నాగజ్యోతి,శ్రీశైలం మండలం తహశీల్దార్ శ్రీనివాసులు ,శ్రీశైలం సర్కిల్ ఇన్స్పేక్టర్ జి.ప్రసాదరావులు పరిశీలించారు. ఈక్రమంలో పార్కింగ్ స్థలంలో వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను సన్నహం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ,పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిపి వర్సెస్ ఎంపిటిసిలు

– మేమంతా సపోర్ట్ చేయకపోతే నువ్వు ఎంపిపి అయ్యేవారా – కో ఆప్షన్ మెంబర్ బాషా
– ఎంపిపి గారు మా ఊరు గుర్తుందా – ఉరుకుందు సర్పంచ్ దేవిరెడ్డి

ఆలూరు రూరల్, నవంబర్6, ప్రభాతవార్త:

ఆలూరు ఎంపిడివో కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ మా తీర్మానం లేకుండా ఏ పని కూడా ముందుకు సాగదని మెజార్టీ సభ్యులం మేమే ఉన్నామని అది అధికార పార్టీ నాయకులు, అధికారులు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. ఏ పనిచేయాలన్నా తమ తీర్మానం లేకుండా ముందుకు సాగదని అది గుర్తుంచుకుని వ్యవహరించాలని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్‌కు ఆయన సవాల్ విసిరారు. అభివృద్ధి కావాలంటే మా కార్యకర్తలకు కూడా 30శాతం పనులు ఇచ్చి సహకరించాలని లేనియెడల మేం కూడా సహకరించేదిలేదని ఆయన అధికారులకు తేల్చి చెప్పారు. ఈ విషయం ఇలాగే కొనసాగితే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని ఆయన తెలిపారు. అలాగే ఎంపిపి నిధులు రూ.30లక్షలు ఉండగా ఏ ఎంపిటిసికి రూపాయి నిధులు ఇవ్వకుండా, ఏ ఊరికి రూపాయి నిధులు ఇవ్వకుండా ఆయనే సొంతంగా వర్క్‌లు చేసుకుంటున్నారంటూ మేం సభ్యులం ఉన్నామని మరిచిపోయారని కో ఆప్షన్ మెంబర్ బాషా ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వైస్ ఎంపిపి శ్రీరాములు మాట్లాడుతూ కనీసం మొలగవెల్లి గ్రామానికి తాగునీరు సరిగా అందడంలేదని మొలగవల్లి చెరువులో ముళ్లకంపలు, చెత్తాచెదారం పేరుకుపోయిందని ఎంపిపికి తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కనీసం నేను వైస్ ఎంపిపి అని కూడా ఆమె మరచిపోయారని ఆయన అన్నారు. అలాగే ఉరుకుంద సర్పంచ్ దేవిరెడ్డి మాట్లాడుతూ అమ్మ ఎంపిపి గారు మేం గుర్తున్నామా లేదా అంటూ ఎమ్మెల్యే ఎదుటే ఆయన చేతులు జోడించి ఎంపిపిని మా ఊరు ఎక్కడ ఉందో మీకు తెలుసా అని కనీసం నేను ఎవరో మీకు గుర్తుందా అంటూ ఆయన అడిగారు. మూడు నెలలకు

ఒకసారి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నారని దీనికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైస్ ఎంపిపిలు నాలుగు బిస్కెట్లు, కప్పు టీ, ఒక మినరల్ వాటర్ బాటిల్‌కే వెలుతున్నారని ప్రజలు అడుగుతున్నారని ఆయన ఎంపిపిని ప్రశ్నించారు. కనీసం ఎంపిపి నిధులతో మా ఊరికి తాగడానికి నీరు, స్కూల్ బిల్డింగ్ కట్టించాలని ఆయన కోరారు. ఇందులో ఎమ్మెల్యే కలుగజేసుకుని ఎంపిపితో మాట్లాడి మీ గ్రామానికి తగినన్ని నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడంతో వారు సద్దుమణిగారు. ఈ కార్యక్రమంలో ఆలూరు జెడ్పీటీసీ ఏరూరు శేఖర్, ఎంపిడివో, ఎంఈవో, వ్యవసాయాధికారి, డిప్యూటీ తహసీల్దార్, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్

ఆత్మకూరు,నవంబర్06,ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, అర్బన్ సిఐ ఓబులేసు, రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, శ్రీ చైతన్య స్కూలు ప్రిన్సిపల్ సుమిత్రారెడ్డిలు పేర్కొన్నారు. బుదవారం పట్టణంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల స్కూలు ఆధ్వర్యంలో రోడ్స్ సేఫ్టి స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి గౌడ్ సెంటర్‌లో మానవహారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించడం వలన ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహించిన శ్రీ చైతన్య విద్యా సంస్థల వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హుసేన్‌బాష, పోలీసు సిబ్బంది, శ్రీ చైతన్య విద్యా సంస్థల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విధ్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఇతరులపై అధారపడకుండా సొంత కాళ్ళపై నిలబడాలి

– ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు హాస్పిటల్, నవంబర్ 6, ప్రభాతవార్తః

మహిళలు ఇతరులపై అధారపడకుండా సొంత కాళ్ళపై నిలబడాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. నగరంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలోని మహిళా సాధికారత కేంద్రంలో నందమూరి తారక రామారావు నైపుణ్యాభివృద్ధి మరియు మహిళా సాధికారత కేంద్రం వారి ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మరియు బ్యూటీకేర్ నందు శిక్షణ పొందిన వారికి ఆయన సర్టిఫికెట్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళా సాధికారత కేంద్రం అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఇచ్చే ఉచిత శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుటుంబ పోషణలో మహిళలు కూడ తోడుగా ఉన్నప్పుడే కుటుంబం సంతోషంగా జీవిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మహిళా ప్రాంగణం అధికారిని అంజనీ భూషణ్, టిడిపి వీరశైవ సాధికారత సమితి కన్వీనర్ శివరాజు పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో తల్లి మిస్సింగ్ ..

కేసునమోదు : ఎస్ఐ తిరుపాలు

నందికొట్కూరుటౌన్, నవంబర్ 6, ప్రభాతవార్త :

బ్రాహ్మణకొట్కూరు గ్రామానికి చెందిన సబీనా తన ఇద్దరు పిల్లలు ముస్బీరా, ముజాహిద్‌లు శనివారం నుంచి కన్పించడం లేదని అమె తల్లి ఫాతిమాబీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపాలు తెలిపారు. బ్రాహ్మణకొట్కూరులోని మద్దూరునగర్‌లో నివాసం ఉంటున్న సబీనా కుటుంబ కలహాలతో తన భర్తతో కొట్లాడి పిల్లలను తీసుకుని వెళ్లిపోయిందని, ఈమేరకు అమె కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేశామన్నారు. మిస్సింగ్ అయిన మహిళ, పిల్లల అచూకీ ఎవరికైనా తెలిస్తే పోలీసుస్టేషన్‌లో తెలియజేయాలని ఎస్ఐ తిరుపాలు కోరారు.

యువకులు క్రీడా రంగంలో రాణించాలి:సిఐ

శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్06,ప్రభాతవార్త

ఉత్సహవంతులైన యువకులు క్రీడరంగంలో రాణించాలని శ్రీశైలం ఓకటపట్టణ సర్కిల్ ఇన్స్పేక్టర్ జి.ప్రసాదరావు క్రీడాకారులకు తెలిపారు.శ్రీశైలంలో జరిగే ప్రిమియం లీగ్ మెగా టోర్నమెంటులో బాగంగా మ్యాచ్‌ను టాస్ వేసి బుదువారంనాడు ప్రారంబించారు.ఈ సందర్భంగా ఇరు జట్లను అబినందించారు.ఈ సందర్భగా సిఐ మాట్లాడుతూ శ్రీశైలంలో క్రిడాకారులు,యువకులు క్రీడా సూర్తిని పెంపోందించుకోవాలన్నారు.అనంతరం క్రిడాకారులకు మెమొంటాలను అందించారు.ఈ కార్యక్రమంలో యల్లాశేఖర్‌రెడ్డి, రఘునాథుడు, మహేందర్‌రెడ్డి, రవిస్వామి,బాబురావు తదితర క్రిడాకారులు పాల్గొన్నారు.

ప్రముఖ దేవాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే

– ప్రతిఒక్కరు ఆధ్యాత్మికభావనతో మెలగాలని ఎమ్మెల్యే పిలుపు

కౌతాళంరూరల్, నవంబర్06, ప్రభాతవార్త,

మండలంలోని ప్రముఖ దేవాలయాలను బుధవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సందర్శించారు. మండలంలోని ఉరుకుందలో వెలిసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి, బుదుములదొడ్డి ఆంజనేయస్వామి, ఎరిగేరి పులిగొట్టు ఆంజనేయస్వామి, సాయిబాబా దేవాలయాలను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి దర్శించుకుఉన్నారు. ఆయా ఆలయాల నిర్వాహకులు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి సాదరంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కార్యదర్శి దేశాయ్ ప్రహ్లాద ఆచారి, పీఏ వెంకటరామిరెడ్డి, సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, మాజీ చైర్మన్ వడ్డే రామన్న, మాజీ సర్పంచ్ అవతారం, ఉమాపతి, సమ్మద్, వెంకోబా, సుగూరప్ప, పూజారి లింగన్న, వార్డు మెంబర్ రామకృష్ణ, మసాల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులు వేగవంతం చేయండి

కర్నూలు మున్సిపల్, నవంబర్ 6, ప్రభతవార్తః

నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు సుంకేసుల జలాశయం నుండి మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వరకు రూ.82 కోట్లతో నిర్మిస్తున్న పైపులైన్ పనులు వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అదేశించారు. బుధవారం సుంకేసుల జలాశయం వద్ద ఇంటెక్ వెల్ పైపులైన్ పనులను కమిషనర్ పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతి, జలాశయం నీటి సామార్థ్యం ఎస్ ఎస్ ట్యాంకు సరఫరా వంటి వివరాలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ నదిని కమిషనర్ పరిశీలించారు. నదిని శుభ్రంగా ఉంచాలని అనవసరమైన చెత్తా చేదారం, పిచ్చిమొక్కలు వెంటనే తొలగించాలని కమిషనర్ అదేశించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ చంద్రమోహన్, డిఈఈ వెంకటేశ్వర్లు, ఏఈ నాగశేఖర్, ఏజెన్సీ ఇంజనీర్ సుబ్బయ్య, నగరపాలక ట్రైనీ ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రాస్ రెగ్యులెటర్ నుండి 15 వేల క్యూసెక్కుల నీటి విడుదల

పాములపాడు, నవంబర్ 6, ప్రభాతవార్తః పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులెటర్ నుండి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా భానకచర్ల క్రాస్ రెగ్యులెటర వద్దకు 15 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుండి తెలుగుగంగ కాల్వకు 8 వేల క్యూసెక్కులు, జిఎన్ఎస్ఎస్ కాల్వకు 5 వేల క్యూసెక్కులు, కెసిసిఎస్కేఫ్‌చానల్ కాల్వకు 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఏఈ దేవేంద్ర బుధవారం తెలిపారు. ఇదిలా ఉండగా భానకచెర్ల క్రాస్ రెగ్యులెటర్ నుండి తెలుగుగంగ కాల్వకు నీటి విడుదల తగ్గించారు.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల, నవంబర్6, ప్రభాతవార్త:

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలోని సమావేశ భవనంలో బుధవారం మండల అధ్యక్షులు నాగవేణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కరూ్నలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరయ్యారు. మండల అభివృద్ధి అధికారి ప్రసాదరెడ్డి మరియు తహసీల్దార్ బాలీశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మొదటగా వ్యవసాయశాఖ అధికారి వారి ప్రగతి నివేదిక చదివి సభకు తెలియజేశారు. కొలిమిగుండ్ల మండలంలో 2900క్వింటాళ్ల శనగను రైతులకు అందుబాటులో ఉంచగా 1913మంది రైతులు 2755క్వింటాళ్ల శనగలను రైతులకు అందజేశామని వ్యవసాయాధికారి తెలియజేశారు. అనంతరం తహసీల్దార్ బాలీశ్వరరెడ్డి ప్రజా పంపిణీ గురించి మరియు మండలంలోని లా్యండ్ లేఔట్ల గురించి మరియు ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా నిర్మిస్తే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అనంతరం తాగునీరు, పశువైద్యశాల, గృహనిర్మాణశాఖ, స్త్రీ మరియు శిశుసంక్షేమశాఖ, పంచాయతీరాజ్, విద్యుత్‌శాఖ, డీఆర్‌డీఏ, ఐకేపీ, మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ, విద్యాశాఖ, రహదారులు, రోడ్లు, రవాణా, మైనర్ ఇరిగేషన్, ఉద్యాన శాఖల అధికారులతోపాటు అన్ని శాఖల అధికారులు వారి వారి ప్రగతి నివేదికలను చదివి సభకు తెలియజేశారు. అనంతరం కొలిమిగుండ్ల సర్పంచ్ శివరాముడు తన అధికారాలను మండల అధికారులు కాలరాస్తున్నారని జెడ్పీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. చైర్మన్ వెంటనే స్పందించి సర్పంచ్ అధికారాలను అధికారులు తీసుకుంటే వారి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. అలాగే గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్ పంచాయతీ పరిధిలో ఉంటే సర్పంచ్ ఆధీనంలో నడవాలి కాని అధికారులు ఆధీనంలోకి ఎలా తీసుకుంటారని అధికారులను ప్రశ్నించారు. సర్పంచ్‌లకు, ఎంపిటిసిలకు ప్రోటోకాల్ పాటించే బాధ్యత అధికారులే తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు పులిప్రకాష్‌రెడ్డి, సర్పంచ్‌లు బి.మహేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, కొండయ్య, శివరాముడు, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.